క్లుప్తంగా

నేడు ముస్లింల శాంతి ర్యాలీ

నాయుడుపేట టౌన్: వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ నాయుడుపేటలో గురువారం ర్యాలీ నిర్వహిస్తున్నట్టు ముస్లిం మత పెద్దలు, నవజవాన్ యూత్ సభ్యులు తెలిపారు. వారు బుధవారం నాయుడుపేట పట్టణం, మండలంలోని పలు ప్రాంతాల్లో కరపత్రాలు పంపిణీ చేశారు. పట్టణంలోని జామియా మసీదు సమీపంలోని షాదీ మంజిల్ నుంచి ఉదయం 8.30 గంటలకు ర్యాలీ ప్రారంభం అవుతుందని తెలిపారు. పెద్ద ఎత్తున ముస్లింలు తరలివచ్చి ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు.

కలువాయిలో బడిబాట

కలువాయి(సైదాపురం): కలువాయిలో బుధవారం ఎంఈవో–2 శేషగిరిరావు, జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం ఎస్‌డీ అబ్బాస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులతో కలిసి ర్యాలీ చేశారు. అనంతరం మానవ హారం ఏర్పాటుచేశారు. ఎంఈవో2 మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందిస్తున్నామని తెలిపారు. మల్లికార్జున రెడ్డి, పెంచల పుల్లయ్య, మహేష్ పాల్గొన్నారు.

‘అధికారులపై చర్యలు తీసుకోవాలి’

సూళ్లూరుపేట : బుచ్చినాయుడుకండ్రిగ మండలం అంజూరు రిజర్వు ఫారెస్ట్ భూమిని కల్లి వెట్టు రెవెన్యూ భూమిగా చూపిస్తూ అధికారులు నాటకాలు ఆడుతున్నారని భారత హేతువాత సంఘం అధ్యక్షులు నార్ని వెంకటసుబ్బయ్య ఆరోపించారు. ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 20.75 ఎకరాల రిజర్వు ఫారెస్ట్ భూమిని కొనుగోలు చేసినట్టు చూపి కల్కి ట్రస్టు ఎన్‌కేవీ ప్రీతి పేరుతో నిర్మాణాలు చేపట్టిందని తెలిపారు. వాటిని కూల్చివేయాలని డిమాండ్ చేశారు. కల్కి ట్రస్టు వారికి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

బెల్టు షాపుపై పోలీసుల దాడి

దొరవారిసత్రం : మండలంలోని ఆనేపూడి పరిధిలో వున్న మద్యం బెల్టు షాపుపై మంగళవారం రాత్రి పోలీసులు దాడి చేశారు. నిర్వాహకుడు శ్రీనివాసులును అరెస్టు చేసి తొమ్మిది క్వార్టర్ బాటిళ్లను స్వాధీ నం చేసుకున్నారు. అతన్ని సూళ్లూరుపేట కోర్టులో హాజరుపరిచినట్టు ఎస్ఐఅజయ్‌కుమార్ తెలిపారు.

పుస్తక పఠనంతో జ్ఞానం

సూళ్లూరుపేట: పుస్తక పఠనంతో పిల్లల్లో జ్ఞానం పెంపొందుతుందని సూళ్లూరుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ఎల్‌బీ శంకరశర్మ తెలిపారు. ప్రపంచ పుస్తక దినోత్స వం సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల లైబ్రరీ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మనిషికి విజ్ఞానాన్ని అందించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు పుస్తకాలు ఎంతో దోహద పడతాయన్నరు. లైబ్రరీ ఇన్‌చార్జి సీహెచ్ సుబ్రమణ్యం శాస్త్రి, బి.శ్రీనివాసులు, పి.ఏడుకొండలు, జీకే ప్రసాద్, లైబ్రేరియన్ కె.రమేష్ పాల్గొన్నారు.

అధ్యాపకురాలిపై దాడిచేసిన వారిని శిక్షించాలి



సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న అధ్యాపకులు

గూడూరు రూరల్ : వైజాగ్ ప్రాంతంలోని రఘు కళాశాల అధ్యాపకురాలిపై దాడి చేసిన వారిని శిక్షించాలని గూడూరు ప్రయివేట్ లెక్చరర్ల యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. వారు బుధవారం సబ్‌కలెక్టర్ రాఘవేంద్ర మీనన్‌కు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ తరగతి గదిలో సెల్‌ఫోన్ వినయోగించవద్దని చెప్పినందుకు అధ్యాపకురాలిపై దాడికి పాల్పడడం తగదన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు మల్లికార్జున్, సునీల్‌రాజ్, హరిక్రిష్ణ, దయాకర్, మహేష్ పాల్గొన్నారు.

2013 చట్ట ప్రకారం పరిహారం ఇవ్వాలి

చిల్లకూరు : క్రిస్ సిటీకి భూములిచ్చిన వారికి 2013 చట్ట ప్రకారం పరిహారం ఇవ్వాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. వారు బుధవారం గూడూరు సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ కోట మండలం కొత్తపట్నంలో పది రోజుల్లో దిగుబడి వచ్చే వేరుశనగ పంటను దున్నేశారని వాపోయారు. అధికారులు క్రిస్ సిటీ యాజమాన్యంతో కుమ్మక్కై రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. అధికారులు స్పందించి రైతులకు పరిహారం ఇచ్చిన తర్వాతే పనులు చేసుకునేలా చూడాలని కోరారు. జోగి శివకుమార్, బీవీ రమణయ్య, పుట్టా శంకరయ్య, అడపాల ప్రసాద్, బీ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

పగలే వెన్నెలాయే..!



వెంకటగిరి పట్టణంలోని జగనన్న కాలనీలో వీధి లైట్లు నిరంతరం వెలుగుతూనే ఉన్నాయి. అధికారులు వాటి గురించి పట్టించుకోకపోవడంతో కొన్ని లైట్లు మరమ్మతులకు గురయ్యాయి. ఇటీవల జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో విద్యుత్ శాఖకు రూ.7 కోట్ల బకాయిలు ఉన్నట్టు అధికారులు స్పష్టం చేశారు. వీధి లైట్ల గురించి పట్టించుకోకపోవడంతోనే కరెంట్ బిల్లులు పెరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు చొరవ తీసుకుని వీధి లైట్లకు స్విచ్‌లు ఏర్పాటుచేయాలని స్థానికులు కోరుతున్నారు. - వెంకటగిరి రూరల్

వైద్యులు కావలెను



సైదాపురం మండలంలోని చాగణం గ్రామంలో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ హోమియో వైద్యశాల వైద్యులు లేక మూతపడింది. దీంతో హోమియో వైద్యానికి అలవాటు పడిన ఈ ప్రాంత ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వైద్యులను నియమించాలని పలుమార్లు ఉన్నతాధికారులకు విన్నవించినా ఫలితం లేదని వాపోతున్నారు. - సైదాపురం

గుంతలమయం



సైదాపురం మండలంలోని ఊటుకూరు–పాదలకూరు రోడ్డు గుంతలమయమైంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఈ రోడ్డు పనులకు రూ.43 కోట్లు మంజూరు చేసింది. ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పనులు చేపట్టారు. ఊటుకూరు, సైదాపురం, కలిచేడు, తురిమెర్ల గ్రామాల్లో 4 కిలో మీటర్ల మేర రోడ్డును వేశారు. తర్వాత వదిలేశారు. గుంతలమయమైన రోడ్డులో ప్రయాణించడానికి ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోతున్నారు. - సైదాపురం

పదిలో మెరిసిన పేద పిల్లలు

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద పిల్లలు పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటారు. ప్రైవేట్‌కు తాము తీసిపోమని నిరూపించారు. 95 శాతానికి పైగా ఉత్తీర్ణ సాధించారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.



డక్కిలి: విద్యార్థులను అభినందిస్తున్న ఎంపీడీఓ, ఎంఈఓ



రమ్యశ్రీ, గూడూరు రూరల్ | సింధు, చిట్టమూరు | షేక్ మౌషీరా, సైదాపురం | డి.లక్ష్మీప్రియ, సైదాపురం | రిత్విక, సైదాపురం | హరిని, బాలాయపల్లి



హర్షిత, కలువాయి | పి.ప్రణవి, కలువాయి | ఎస్‌డీ అబ్దుల్, కలువాయి | అంకిత, రాపూరు | వివేక్, రాపూరు | నిఖిలశ్రీ, పెళ్లకూరు



హిందూప్రియ, పెళ్లకూరు | సునీత, పెళ్లకూరు | కె.రజిత, దొరవారిసత్రం | నిర్విజ్ఞ, దొరవారిసత్రం | ప్రజ్ఞతేజ, ఓజిలి | ఫైజ్యా, ఓజిలి

చిట్టమూరులో..
చిట్టమూరు మండలంలో 347 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 254 మంది ఉత్తీర్ణత సాధించారు. 82 శాతం ఫలితాలు వచ్చినట్టు ఎంఈవో–2 వెంకటేశ్వరప్రసాద్ తెలిపారు. మెట్టు జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని ఎస్.సింధు 577 మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానంలో నిలిచిందన్నారు.

సైదాపురం, కలువాయి, బాలాయపల్లిలో..
సైదాపురం : సైదాపురం మండలంలోని గిద్దలూరు పాఠశాల విద్యార్థిని షేక్ మౌషీరా 563, డి.లక్ష్మీ ప్రియ 561, ఎ.రిత్విక 556 మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారని ఎంఈవో దయాకర్ తెలిపారు. కలువాయి మండలం కలువాయి పాఠశాల విద్యార్థిని కె.హర్షిత 582, వీరంబొట్లపల్లి పాఠశాల విద్యార్థిని పి.ప్రణవి 574, కలువాయి పాఠశాల విద్యార్థి ఎస్‌డీ అబ్దుల్ 572 మార్కులతో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచినట్టు ఎంఈవో–2 శేషగిరిరావు తెలిపారు. బాలాయపల్లి మండలంలో నిడిగల్లు ఉన్నత పాఠశాల విద్యార్థిని టి.హరిణి 574, బాలాయపల్లి పాఠశాల విద్యార్థి అరుణ్‌కుమార్‌రెడ్డి 544, వెంగమాంబపురం పాఠశాల విద్యార్థిని కె.రవళి 523 మార్కులతో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచినట్టు ఎంఈవో ప్రదీప్ తెలిపారు.

రాపూరులో..
రాపూరు: మండలంలోని కండలేరు జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని బి.అంకిత 564, పెనుబర్తి జెడ్పీ హైస్కూల్ విద్యార్థి కె.కిరణ్ 560, కండలేరు పాఠశాల విద్యార్థి జె.వివేక్ 551, ఎం.వెంకటచేతన్ 551 మార్కులు సాధించి మొదటి మూడు స్థానాల్లో నిలిచినట్టు ఎంఈవో–2 జిలాని బాషా తెలిపారు.

పెళ్లకూరులో..
పెళ్లకూరు: మండలంలోని ఆరు జెడ్పీ, ఒక ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 189 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 135 మంది ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఈవోలు తెలిపారు. తాళ్వాయిపాడు పాఠశాల విద్యార్థిని పి.నిఖిలశ్రీ 575, శిరసనంబేడు పాఠశాల విద్యార్థిని బి.హిందూప్రియ 560, పాలచ్చూరు పాఠశాల విద్యార్థిని సీహెచ్ సునీత 559 మార్కులతో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారని తెలిపారు.

దొరవారిసత్రంలో..
దొరవారిసత్రం: మండలంలోని దొరవారిసత్రం కేజీబీవీ విద్యార్థిని కె.రజిత 561, శ్రీధనమల్లి పాఠశాల విద్యార్థి నిర్విజ్ఞ 560 మార్కులతో మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచినట్టు ప్రిన్సిపాల్ పార్వతి, ఎంఈవో కృష్ణయ్య తెలిపారు.

ఓజిలిలో..
ఓజిలి: మండలంలో 209 మంది పరీక్షలు రాయగా 175 మంది ఉతీర్ణత సాధించినట్టు ఎంఈవో శైలజ తెలిపారు. చిలమానుచేను ఉన్నత పాఠశాల విద్యార్థి ఓజిలి ప్రజ్ఞతేజ 577, ఓజిలి పాఠశాల విద్యార్థి ఫఠాన్ ఫైజ్యా 572 మార్కులతో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారని తెలిపారు.

కోటలో..
కోట: మండలం బీసీ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థి డి.వెంకటసూర్య గుణధీర్ 582, చిట్టేడు జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని సీహెచ్ చెంచువందన 578, ఎస్టీ గురుకుల పాఠశాల విద్యార్థి సీహెచ్.మురళీక్రిష్ణ 539 మార్కులతో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచినట్టు సాధించినట్టు ఎంఈవో మస్తానయ్య, ప్రిన్సిపాల్ శుభకర్‌రావు తెలిపారు.

వెంకటగిరిలో..
వెంకటగిరి రూరల్: వెంకటగిరి పట్టణంలోని ఏపీఆర్ఎస్ గురుకుల పాఠశాల విద్యార్థిని కె.ఇందిర 594, జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని షేక్ సానియా అక్తర్ 586, ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థి బోయిన హనుమంతు 580 మార్కులతో మొదటి మూడు స్థానాల్లో నిలిచినట్టు ఎంఈవోలు వెంకటేశ్వర్లు, బాబయ్య, ప్రిన్సిపాళ్లు తెలిపారు.

తడలో..
తడ: మండలం తడ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని తొండా వర్షిణి 567, చిన్నమాంబట్టు ఉన్నత పాఠశాల వర్షిత 565, తడ ఉన్నత పాఠశాల విద్యార్థిని మేఘన 565, అక్కం పేట ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థిని కమలకుమారి 553 మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించినట్టు ఎంఈవో మల్లికార్జునరావు తెలిపారు.

వాకాడులో..
వాకాడు : మండలం దుగ్గరాజపట్నం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి కొండ్రాజు బాలశివ 539, వాకాడు అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థి వినయ్ 524, బాలిరెడ్డిపాళెం విద్యార్థిని వాకాడు హేమ 523 మార్కులు సాధించి మొదటి మూడు స్థానాల్లో నిలిచారని ఎంఈవో తెలిపారు.

చిల్లకూరులో..
చిల్లకూరు : మండలంలో నెలబల్లిరెట్టపల్లి పాఠశాల విద్యార్థి మేకల శేఖర్ 584, వరగలి పాఠశాల విద్యార్థి పూడింగారి పురుషోత్తం 578, గురుకుల పాఠశాల విద్యార్థి బొమ్మిశ్ల చరణ్‌తేజ్ 574, చిల్లకూరు పాఠశాల విద్యార్థి కన్నా సాయికుమార్ 556 మార్కులు సాధించి మొదటి మూడు, నాలుగో స్థానాల్లో నిలిచినట్టు డీవైఈవో సనత్‌కుమార్, ప్రిన్సిపాల్ అనీల్‌కుమార్ తెలిపారు.

డక్కిలిలో..
డక్కిలి : డక్కిలి ఏపీ అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థిని కీర్తన 573, గాయిత్రి 568, దగ్గవోలు జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని యగ్న ప్రియ (561) మార్కులతో మొదటి మూడు స్థానాల్లో నిలిచారని ఎంఈవో వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాళ్లు తెలిపారు. యగ్న ప్రియ, నందినికి ఒక్కొక్కరికి రూ.5 వేలు చొప్పున ఎంపీడీవో తన సొంత నగదు అందజేసి అభినందించారు.

సూళ్లూరుపేటలో..
సూళ్లూరుపేట : సూళ్లూరుపేట పట్టణంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని యమున 583, హర్షిణి 573, ఎస్‌కే షమీహ 563 మార్కులు సాధించి మొదటి మూడు స్థానాల్లో నిలిచారని ఎంఈవోలు తెలిపారు. వారిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

నాయుడుపేటలో..
నాయుడుపేట టౌన్ : మేనకూరు ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎ.వందన 589, ఎస్.యాసిన్ 579, పుదూరు ఉన్నత పాఠశాల విద్యార్థిని పి.సుమ 579 మార్కులతో మొదటి మూడుస్థానాల్లో నిలిచారని ఎంఈవో బానాల మునిరత్నం, హెచ్ఎం సుబ్బరామయ్య తెలిపారు. పిల్లలను వారు అభినందించారు.

గూడూరులో..
గూడూరు రూరల్ : గూడూరు రూరల్ చెన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని నలగర్ల రమ్మశ్రీ 572 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచినట్టు ఎంఈవో తెలిపారు. అలాగే 500లకు పైగా మార్కులు సాధించిన వారిని అభినందించారు.


వెంకటసూర్య గుణధీర్, కోట


కె.ఇందిర, వెంకటగిరి


షేక్ సానియా అక్తర్, వెంకటగిరి


హనుమంత్, వెంకటగిరి


మేకల శేఖర్, చిల్లకూరు


చరణ్‌తేజ్, చిల్లకూరు


తొండా వర్షిణి, తడ


బాలశివ, వాకాడు


యమున, సూళ్లూరుపేట


హర్షిణి, సూళ్లూరుపేట


షమీహ, సూళ్లూరుపేట




వందన, యాసిన్, నాయుడుపేట టౌన్


సుమ, నాయుడుపేట టౌన్

రాష్ట్రంలో రాక్షస పాలన



మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వాకాడు : కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో రాక్షస పరిపాలన సాగిస్తోందని వైఎస్సార్‌సీపీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. ఆయన బుధవారం వాకాడులోని తన నివాసంలో కోట, వాకాడు, చిట్టమూరు మండలాల వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. పలు కీలక విషయాలపై చర్చించారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు అధికారం కోసం తప్పుడు హామీలు ఇచ్చారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఎన్నికల్లో తాము చేసిన పొరపాటుకి ప్రజలు ఇప్పుడు బాధ పడుతున్నారని వివరించారు. త్వరలో జరగనున్న జెమిలీ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం భూస్థాపితం కావడం ఖాయమన్నారు. జగనన్న పరిపాలనలోనే ప్రజలు సుభిక్షంగా జీవించారని గుర్తు చేశారు. ఎవరూ అధైర్యపడొద్దని, ఏ కష్టమొచ్చినా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కొడవలూరు దామోదర్‌రెడ్డి, గూడూరు సుధాకర్‌రెడ్డి, యరటపల్లి మధుసూదన్‌రెడ్డి, సన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఏనుగు సుధాకర్‌నాయుడు, పాపారెడ్డి రాజశేఖర్‌రెడ్డి, దేవారెడ్డి నాగూర్‌రెడ్డి, శేషురెడ్డి, శశిరెడ్డి, గూడూరు వెంకటేశ్వర్లురెడ్డి, వాకాటి రవి, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పలువురికి సన్మానం



రాపూరులో ఇంజినీరింగ్ అధికారులకు సన్మానం



దొరవారిసత్రంలో ఎంఈవోకు సన్మానం



తడ : టీచర్‌కు సన్మానం

రాపూరు: మండలంలోని కండలేరు జలాశయ ఇంజినీర్లుగా పనిచేస్తూ పదోన్నతి పొంది బదిలీ అయిన ఉద్యోగులను బుధవారం అధికారులు ఘనంగా సన్మానించారు. ఏఈలు రేవతి, శ్రీనివాస రావు డీఈఈలుగా ప్రమోషన్ పొందారు. కార్యక్రమంలో అధికారులు అనీల్‌బాబు, అనీల్‌కుమార్, హర్షవర్ధన్, తిరుమలయ్య, నాగయ్య, రమేష్‌బాబు, తోట మల్లికార్జున పాల్గొన్నారు.

ఎంఈవోకు సన్మానం
దొరవారిసత్రం : దొరవారిసత్రం ఎంఈవో–1 శెట్టిపల్లి మునిశేఖర్ ఈ నెలాఖరున ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఆయనకు ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఎంపీడీవో గోవర్ధన, వైస్ ఎంపీపీ గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలికి సన్మానం
తడ: మండలంలోని పూడి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు ఎం.యశోదాదేవి ఈ నెలాఖరును ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఈ క్రమంలో ఆమెను బుధవారం ఎంఈవో మల్లికార్జునరావు, టీచర్లు సన్మానించి వీడ్కోలు పలికారు.

ప్రాచీన కళలను కాపాడుకోవాలి

చిల్లకూరు:ప్రాచీన కళలను కాపాడుకోవాలని పండరి భజన గురువు టీవీ క్రిష్ణదాసు తెలిపారు. ఆయన బుధవారం గూడూరులోని టిడ్కో ఇళ్ల వద్ద ఉన్న ప్రాచీన జానపద కళా నిలయంలో కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన గంగ దేవర మహానందయ్య, వేంపల్లికి చెందిన మొగిలి రామాంజనేయులు, తొండూరు మండలం గోటూరు గ్రామానికి చెందిన గోటూరు సుబ్బరాయులును సత్కరించారు. ఆయన మాట్లాడుతూ పండరి భజన, చెక్క భజన, కులుకు భజన, పంబలోళ్లు, డోలు, కోలాటం, జడ కోలాటం నేర్పించే వారిని ప్రోత్సహించాలని కోరారు.

అమాయకులపై ఉగ్రదాడి హేయం



కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న సంజీవయ్య

నాయుడుపేట టౌన్ : జమ్ము కాశ్మీర్‌లో పర్యాటకులపై ఉగ్రవా దులు దాడి చేయడం దారుణమ ని సూళ్లూరుపేట మాజీ ఎమ్మె ల్యే కిలివేటి సంజీవయ్య ఖండించారు. ఆయన బుధవారం రాత్రి వైఎస్సార్ సీపీ నాయకులతో కలిసి ఉగ్రదాడిని నిరసిస్తూ నెల్లూరు వీఆర్సీ సెంటర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో ప్రదర్శన చేశారు. నిందితులను కఠినంగా శిక్షించాలని కేంద్రాన్ని కోరారు.

పేదలకు మెరుగైన వైద్యం

చిల్లకూరు : పేదలకు వైద్యం అందించాలని, విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తిరుపతి జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ శ్రీనివాసులురెడ్డి హెచ్చరించారు. ఆయన బుధవారం చిల్లకూరులోని పీహెచ్‌సీ ని తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ వైద్యం కోసం వచ్చిన వారి పట్ల దురుసుగా వ్యవహరించవద్దన్నారు. కాలం చెల్లిన మందులును తొలగించాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు ఆరాఫత్, ఎంపీహెచ్‌లు హిదయతుల్లా, రవికుమార్, లక్ష్మి, సావిత్రి, పోలమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి

సైదాపురం: రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని ఏవో హైమావతి తెలిపారు. మండలంలోని లింగసముద్రం, అనంతమడుగు గ్రామాల్లో బుధవారం భూసార పరీక్షలు చేశారు. ఆమె మాట్లాడుతూ భూసార ఫలితాలను అనుసరించి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేస్తే అధిక దిగుబడి సాధించవచ్చన్నారు. భవిష్యత్తు తరాల కోసం ప్రకృతి వ్యవసాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రసాయనిక మందుల వాడకం వల్ల సాగు పెట్టుబడి పెరగడంతో పాటు పర్యావరణం దెబ్బతింటుందన్నారు.

దళితులపై పెట్టిన కేసులు ఎత్తేయాలి

సైదాపురం: ఊటుకూరుకు చెందిన దళితులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తేయాలని, వారు సాగు చేసుకుంటున్న భూములకు యాజమాన్య హక్కులు కల్పించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కన్వీనర్ డీపీ పోలయ్య డిమాండ్ చేశా రు. దళితులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నాలుగో రోజు బుధవారం ధర్నా చేశారు. తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రమేష్, వెంకటయ్య, మమత, కోటయ్య, అంకయ్య పాల్గొన్నారు.

కారు ఢీకొని వ్యక్తి మృతి

దొరవారిసత్రం: మండలంలోని నెలబల్లి వద్ద మంగళవారం రాత్రి కారు ఢీకొనడంతో వ్యక్తి మృతిచెందాడు. పోలీసుల కథనం మేరకు.. నెలబల్లికి చెందిన పున్నేపల్లి పోలయ్య(55) బైక్‌లో వస్తూ రోడ్డు దాటుతున్నాడు. చెన్నై నుంచి హైదరాబాద్ వెళుతున్న కారు వేగంగా ఢీకొంది. తీవ్రం గాయపడిన పోలయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. ఎస్ఐ అజయ్‌కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.